మనం
కడప | అన్నమయ్య





# తాటిగుంటపల్లెలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం


**పాల్గొన్న కుటుంబ సాధికార సారధులు , కార్యకర్తలు - పల్లెల వారిగా సమస్యల పరిష్కారం పై చర్చ**

**ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు**

వీరబల్లి న్యూస్ మనం న్యూస్ ఫిబ్రవరి 6 రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు మండలం లోని తాటిగుంటపల్లె గ్రామపంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని శుక్రవారం షికారు పాలెం సమీపంలోని తోటలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారధులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రాజు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ పటిష్టత తో పాటు ,పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు చర్చించడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి ఎలా అందించాలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో




గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం భాస్కర్ రాజు,జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, సొసైటీ డైరెక్టర్ దుర్గం ఆంజనేయులు, సీనియర్ నాయకులు దస్తగిరి, మల్లికార్జున్ రెడ్డి,రామచంద్రారెడ్డి, జయ చంద్రారెడ్డి , యూనిట్ ఇంచార్జి వీరబల్లి మహేష్, బూత్ కన్వీనర్ లు రాజా కొండ గురిగింజగుంట ప్రసాద్ , ఇబ్రహీం, తెలుగుదేశం పార్టీ నాయకులు, మదనపల్లి సుధాకర్, గంగయ్య, విజయ్ కుమార్, విజయ్ కుమార్ యాదవ్, రామాంజులు,కొండ,అబ్దుల్లా, రెడ్డి భాష, ఖాదర్ బాషా,రామచంద్ర, బంగారి, ఆనంద, శివయ్య, గుండాలయ్య రమేష్, అవినాష్ రాజు, వెంకట్రామిరెడ్డి, జ్యోతి రాజశేఖర్ రాజు,మహిళలా నాయకులు గంగావతి, యమునా ,యువకులు పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ పాదయాత్రకు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు సంఘీభావం

రాజంపేట మనం న్యూస్‌ఫిబ్రవరి 6 ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన " ఇంటి గడప నుంచి దేవుని గడప వరకు " మహాసంకల్ప యాత్రకు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు .మద్దతును ప్రకటించారు. శుక్రవారం నాడు సంకల్ప యాత్రలో భాగంగా రాజంపేటకు విచ్చేసిన నిర్మాత బండ్ల గణేష్ గారికి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ భారీ గజమాలతో చమర్తి జగన్ మోహన్ రాజు సత్కరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ సంకల్ప యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు,స్వామి వారి ఆశీస్సులు బండ్ల గణేష్ కు ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు జగన్



మోహన్ రాజు తెలియజేశారు. అంతకు ముందు ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ గారు మరియు పార్టీ ప్రముఖులతో కలిసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి చమర్తి జగన్ మోహన్ రాజు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

**మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడపఫిబ్రవరి 6( మనం న్యూస్ ) : శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు.. జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర బాలాజీ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం,గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయంల్లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె లోని భైరవేశ్వరస్వామి ఆలయం,పులివెందుల మండలం




మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం,వివిఎన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షి హితేశ్వర స్వామి దేవాలయం.. మొదలయిన 16 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా.. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు,108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.

అనంతర జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు సంబందించి జిల్లా కలెక్టర్.. ఎస్పీ, సంబందిత అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు,సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారికి ఆర్థిక సహాయం అందజేత




పుల్లంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 6:పుల్లంపేట మండలం, పివిజి పల్లెకి చెందిన చాపల లక్ష్మమ్మ గారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.20,284/- విలువైన చెక్కును ముక్కావారి నివాసం వద్ద లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు ఖఖణూ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూలి, ""“ప్రజల కష్టాలను ప్రభుత్వం ఎప్పుడూ పట్టించుకుంటుంది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తక్షణ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీణూ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి



చిట్వేలి ఫిబ్రవరి 6 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తి టెంపుల్ పర్యటనకు వెళు_న్న సందర్భంగా ఆయనకు రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులురెడ్డి శుక్రవారం రేణిగుంట ఎయిర్పోర్ట్‌లో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని పాటూరు శ్రీనివాసులురెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



నేడు మహా సంకల్పయాత్ర తిరుమలరి సందర్భంగా రాజంపేటకు విచ్చేసిన ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్‌ని రాజంపేట నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజుతో కలిసి సంగీభావం తెలుపుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఐటీడీపి రాజంపేట అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సాయి రాజు.

# బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఆశాజ్యోతి కూటమి ప్రభుత్వం

## మా ఇన్చార్జ్ పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం - పాత్రికేయుల సమావేశంలో పుల్లంపేట టిడిపి పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు




రైల్వే కోడూరు, ఫిబ్రవరి 06, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వైసీపీ నేత, పుల్లంపేట ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి అలియాస్ బాబుల్ రెడ్డిపై కూటమి నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లంపేట మండల టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిపై వైసీపీ నేత బాబుల్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని మండిపడ్డారు. రూపానంద రెడ్డి గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉంటూ, అనతి కాలంలోనే కూటమి తరపున ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పరంగా ముందు వరుసలో నిలిచిన నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 400 ఎకరాలకు పైగా భూములు ఆక్రమించారని రూపానంద రెడ్డిపై బాబుల్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. నిజంగా భూకబ్జాలు ఎవరు చేశారో తమ చిట్టా విప్పితే ఆరోపణలు చేసిన వారే తలదించుకోవాల్సి వస్తుందని కూటమి నేతలు స్పష్టం చేశారు. పుల్లంపేట మండలానికి సర్పంచ్‌గా కూడా సరిపోని వ్యక్తి, నిలువెత్తు నిజాయితీకి మారుపేరైన రూపానంద రెడ్డిపై నిందలు వేయడం తగదని విమర్శించారు. అవినీతి ఎవరు చేశారో తేల్చేందుకు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ బాబుల్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని, స్థలాన్ని బాబుల్ రెడ్డే నిర్ణయించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పుల్లంపేట మండలంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూములను ముద్దా వెంకటసుబ్బారెడ్డి అలియాస్ బాబుల్ రెడ్డి మరియు అతని అనుచరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చెరువులు, వాగులు, అడవులు, స్మశానవాటికలు, ఎస్సీఎస్టీ భూములు సహా ప్రభుత్వానికి చెందిన ఏ భూమి కనిపించినా కబ్జా చేయడమే వారి పనిగా మారిందని విమర్శించారు. బాబుల్ రెడ్డి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూ ఆక్రమణలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాపర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలీ జగదీశ్వర్ రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ముద్దా సుభాష్ రెడ్డి, చందు ఈశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందు ఈశ్వర్, జాగ్వారిపల్లి సర్పంచ్ శంకర్ రెడ్డి, దళవాయపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి, చీమశెట్టి నారాయణ, పోలూరు కృష్ణమ నాయుడు, వెంకటసుబ్బయ్య యాదవ్, ఏం. మల్లికార్జున, మాజీ మార్కెట్ చైర్మన్ పోలూరు కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0 పై ప్రజలకు, స్వచ్ఛంద సంస్థలకు అవగాహన



చిట్వేలి ఫిబ్రవరి 6 మనం న్యూస్: ప్రభుత్వం విద్యారంగంలో సమాజంలోని దాతల ద్వారా పాఠశాలల సమగ్ర అభివృద్ధికి బాటలు వేయుటకు ప్రతిష్టాత్మకంగా విద్యాంజలి అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కలిపి సంయుక్తంగా ప్రారంభించడం జరిగింది అని మండల విద్యాశాఖ అధికారులు ఖాజా మొహిద్దీన్, ఈశ్వరయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల లెవెల్ విద్యాంజలి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని ఉపాధ్యాయులుకు, డోనార్స్, సమాజసేవకులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ వీరాంజనేయులు, నారాయణ రెడ్డి, ఆహ్మద్ బాషా లు మాట్లాడుతూ విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా సమాజంలోని దాతల ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించుటకు ఈ కార్యక్రమం అనేది చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా, స్వచ్ఛందంగా చేయాలని ఇందులో ఎటువంటి ఆర్థిక ప్రయోజనం ఆశించకుండా మన చుట్టూ పక్కల ఉండే పాఠశాలలకు సేవ చేసే అవకాశం కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు అంతర్జాలంలో వారి పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు విద్యాంజలి పోర్టల్ లో నమోదు చేస్తే దాతలు లేక స్వచ్ఛంద సంస్థల ద్వారా పాఠశాలలోని మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ తెలిపారు. మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులు కామటం వెంకటేశ్వర్లు ఎంతో మంది పేద విద్యార్థులకు తన వంతు సహాయం అందించారు.

అలాగే వైయస్సార్ ఎస్టి కాలనీలో పాఠశాలను ఏర్పాటు చేసి వాలంటరీనీ నిర్మించి ఐదునెలలు వారికీ ఆయన సొంత నిధులతో వేతనం అందించారు. స్వచ్ఛందంగా దాతలుగా సేవ చేసే వ్యాపార వేత్తలు, బిజినెస్ చేసే వారికి ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా రాయితీ అనేది లభిస్తుంది. మానవతా స్వచ్ఛంద సంస్థ వారు కుంభగిరి రావు, సాయిరాం, చిట్వేల్ హెల్ప్ లైన్ నిర్వాహకులు ఇంతియాజ్ అహ్మద్, గాల శివారెడ్డి మాట్లాడుతు మండలంలోని పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సంస్థ, చిట్వేల్ హెల్ప్ లైన్ సంస్థ స్థాపించినప్పటి నుండి విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రక్తదాన శిబిరాలు ఆపద సమయాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం తదితర సేవా కార్యక్రమాలను చాలా చక్కగా వివరించారు. అలాగే వై.యస్.ఆర్ గిరిజన కాలనీలోని చదువుకు దూరంగా ఉండే పేద విద్యార్థులకు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులు, సురేష్ ఐదు లక్షలు ఆర్థిక సహాయంతో స్థానిక సి.ఆర్.ఎం.టీ చంద్రశేఖర్ కృషితో పేద విద్యార్థుల కోసం నూతన పాఠశాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి లో మండలంలోని ప్రజల కోసం వివిధ రకాల వసతులు కల్పించడం జరిగిందని సుమారు 30 లక్షలకు పైగా సంస్థ ద్వారా ఇప్పటివరకు వివిధ విశిష్ట సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు ఏదైనా సహాయం కావాలని ముందుకొస్తే మానవతా సంస్థ, చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ లు ఎల్లప్పుడూ మీకు సహాయంగా ఉండుటకు ముందు ఉంటామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులుకు, ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులకు మధ్యాహ్నం భోజనం, స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సి.ఆర్.ఎం.టీ లు చంద్ర శేఖర్, రాజేష్, విజయలక్ష్మి, స్వచ్ఛంద సంస్థ ల ప్రతి నిధులు, సాయిరాం, ముని రావు, ఇంతియాజ్, నరసింహ నాయుడు, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు, ఆర్పీలు వీరాంజనేయులు, మున్నీర్ ఆహ్మద్ బాషా, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.





# మండల స్థాయి విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం

ఒంటిమిట్ట ఫిబ్రవరి 6 (మనం న్యూస్)

మండల స్థాయి విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్టలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు వి లావణ్య, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యాంజలి 2.0 కార్యక్రమానికి ఆర్పీలుగా లెక్కలు జమాల్ రెడ్డి, ఎం.ఎల్ వెంకటసుబ్బయ్య వ్యవహరించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యాంజలి 2.0 కార్యక్రమంలోని అంశాలను, రిజిస్ట్రేషన్ విషయాలను ఉపాధ్యాయులకు చక్కగా వివరించారు. ఎంఈఓ -2 డాక్టర్ వల్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చక్కగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాంజలి 2.0 అనేది ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలను బలోపేతం చేయడానికి, కమ్యూనిటీ, స్వచ్ఛంద సేవకులు మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక వినూత్న పోర్టల్ అన్నారు. ఇది వాలంటీర్లు పాఠశాలలకు సేవలు లేదా వస్తువులను విరాళంగా అందించేలా అనుసంధానిస్తుంది, దీని ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం. వాలంటీర్లు బోధన, కథలు చెప్పడం, వృత్తి విద్యా శిక్షణ, యోగా, క్రీడలు, కళలు మరియు చేతిపనుల వంటి కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. పాఠశాలలకు అవసరమైన బెంచీలు, కంప్యూటర్లు, లైబ్రరీ పుస్తకాలు, క్రీడా/త్రాగునీటి సౌకర్యం వంటి వస్తువులను విరాళంగా ఇవ్వవచ్చు అనేవి లక్ష్యంగా ఉన్నాయన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, నిపుణులు, విద్యావంతులు, ఎన్‌జిఓలు కార్పొరేట్ సంస్థలు మరియు విదేశీ భారతీయులు కూడా ఇందులో రిజిస్టర్ చేసుకోవచ్చని వారు వివరించారు. ఆసక్తి గలవారు అధికారిక వెబ్‌సైట్ లో వాలంటీర్‌గా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇది కేవలం స్వచ్ఛంద సేవ మాత్రమే, ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేదా జీతాలు ఉండవుని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్ష పే పై విద్యార్థులకు అవగాహన

చిట్వేలి ఫిబ్రవరి 6 మనం న్యూస్: భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పరీక్ష పే చర్చ కార్యక్రమం ద్వారా చదువు యొక్క ఆవశ్యకతను గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్ష పే కార్యక్రమంను మండల విద్యా శాఖ అధికారులు ఖాజా మొహిద్దీన్, ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయులు బాలరాజు దుర్గరాజు లు పిల్లలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సి.ఆర్.ఎం.టీ చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు కామటం వెంకటేశ్వర్లు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చేనేత గర్జనకు భారీగా తరలి రండి

సిద్ధవటం ఫిబ్రవరి 6(మనం న్యూస్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22వ తేదీన మంగళగిరిలో నిర్వహించబోయే చేనేత గర్జన జయప్రదం చేయాలని సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్లోని శ్రీ భద్రావతి భావనారాయణ ఆలయప్రాంగణంలో శుక్రవారం చేనేత కార్మికులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై 22న చలో మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చేనేత గర్జనలో కడపజిల్లా లోని అన్ని చేనేత సంఘాలు, సహకార సంఘాలు, వస్త్ర వ్యాపారస్తులు, దుకాణ దారులు, చేనేత కార్మికులు భారీగా తరలి వెళ్ళాలని పిలుపు నిచ్చారు. చేనేత హక్కులను కాపాడు కొనుటకు ఫిబ్రవరి 22 ఆదివారం 10గంటలకు మంగళగిరిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ గాలి గోపురం నుండి నేతన్న సర్కిల్ వరకు భారీ ర్యాలీగా వెళ్ళి నేతన్న సర్కిల్ వద్ద చేనేత సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు శ్రీరాందాస్ వెంకట్, అవ్వారు రవిశంకర్, మునగపాటి సుబ్బరాయుడు, శ్రీరాందాసు ఆంజనేయులు, బిట్టా బాబు రావు, గడ్డం నరసింహులు, శ్రీరాందాస్ మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ టీడీపీ సెంట్రల్ ఆఫీస్ ట్రైనింగ్‌లో పాల్గొన్న నాయకులు



సిద్దవటం ఫిబ్రవరి 06(మనం న్యూస్) : ప్రతి ఎన్నికల్లో ఘన విజయం సాధించాలంటే, అలాగే ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించాలంటే బూత్ స్థాయి బలోపేతమే పునాది అని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. విజయవాడలోని టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టంగా ఉండాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ శిక్షణలో నిర్మాణాత్మక చేరికలు, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రముఖులను కలవడం, క్రమశిక్షణ కలిగిన కేడర్ నిర్వహణ, కర్మభద్దికరమైన ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రత్యేకంగా బూత్ అధ్యక్షులు, కుటుంబ సాధికార సాధకుల బాధ్యత మరియు జవాబుదారితనంపై నాయకులు దృష్టి సారించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలు నిరంతరం చురుకుగా కొనసాగాలని, ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకోవాలని సూచించారు. ఇక ప్రస్తుతం బలహీనంగా లేదా తటస్థంగా ఉన్న బూత్‌లను గుర్తించి, 90 రోజుల వ్యవధిలో సక్రమంగా వ్యవస్థీకరించి, చురుకుగా పని చేసి ఎన్నికల సమయానికి పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ శిక్షణలో స్పష్టం చేశారు. ఈ శిక్షణలో పార్లమెంట్ అధ్యక్షులు ప్రసాద్ బాబు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, కొండవీటి సింహం, మణి, శంకర్, నగేష్ నాయుడు పాల్గొన్నారు

# ఉద్యోగుల ఆర్థిక అంశాల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో లేఖలు




పెనగలూరు(ఫిబ్రవరి 06),మనం న్యూస్:12వ పీ ఆర్ సి కమిటీ ని వెంటనే నియమించి 29% మధ్యంతర భృతి మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పెనగలూరు మండలం చక్రంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ బృందం సంతకాలు చేసి పోస్ట్ బాక్సు లో వేయడం జరిగిందని చెప్పారు. 2023 నుండి 12 వ పి ఆర్ సి అమలు చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు కమీషన్ ను కూడా వేయకపోతే తీవ్ర జాప్యం జరిగి ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థికంగా చాలా నష్టపోతారని పేర్కొన్నారు. అలాగే పేరుకుపోయిన బకాయిల చెల్లింపుకు తెలంగాణ లో మాదిరిగా ప్రతినెల కొంత మొత్తం లో నిధుల విడుదలకు రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2024 నుండి పెండింగ్ డిఏలు వెంటనే విడదల చేయాలన్నారు. డిఎస్సి 2003 ఉపాధ్యాయ, ఉద్యోగుల వివరాలు ప్రభుత్వం వద్ద వున్నప్పటికీ మెమో 57 ను అమలు చేసి పాత పెన్షన్ అమలు చేయడంలేదని, అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూడా సిపిఎస్ విధానం రద్దు పై సానుకూలంగా వ్యవహరిస్తామని ఎన్నికల వాగ్దానం చేసివున్నారు కానీ స్పందన లేక పోవడం దారుణమాని చెప్పారు. హెల్త్ ఇన్సూరెన్స్ ను ఉద్యోగుల ప్రభుత్వ వాటా చెల్లింపు అమలు చేసి క్యాష్ లెస్ మెడికల్ విధానం అమలుచేయాలని కోరుతూ ముఖ్యమంత్రి గారికి లేఖలు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. హరి ప్రసాద్,ఉపాధ్యాయులు అన్వర్ బాష, మహేంద్ర,సుదర్శన్,ప్రసాద రావు, శివ నరసింహులు, ప్రసాద్, వెంకట రెడ్డి, క్రిష్ణ కుమారి, ప్రమీల, శ్రీవాణి, పరిమళ, దేవమణి, షబాన తదితరులు పాల్గొన్నారు.

# నిత్యపూజకోన మహాశివరాత్రి గోడపత్రాలను ఆవిష్కరణ





కడప ఫిబ్రవరి 06(మనం న్యూస్) :జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సభా భవనంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అధ్యక్షతన 2026 మహాశివరాత్రి ఉత్సవాల సమీక్ష సమావేశంలో నిత్య పూజకోన మహాశివరాత్రి కరపత్రాలను, గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లా ఎస్పీ నచికేత్ ,జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ శంకర్ బాలాజీ, డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు జిల్లా అధికారులు పాల్గొన్నారు. రెవిన్యూ యంత్రాంగం ప్రత్యేక స్పెషల్ టీంలు ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనం సులభతరమయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు.



## శీతల గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

సిద్ధవటం ఫిబ్రవరి 06(మనం న్యూస్) : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ఉదయాన్నే పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల మహిళా భక్తులు పాల్గొన్నారు.

## మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనులపై మంత్రికి వినతి పత్రం



సిద్ధవటం ఫిబ్రవరి 06(మనం న్యూస్) : మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సిద్ధవటం మండల టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు సిద్ధవటం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరధ రామానాయుడు, టక్కోలి శంకర్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు తదితరులు మాచుపల్లి టూ ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గారితో మరియు లోకేష్ తో మాట్లాడి అర్జీలు ఇవ్వడం జరిగింది. నందమూరి తారక రామారావు గారు శంకుస్థాపన చేసిన ఈ బ్రిడ్జిని పూర్తి చేస్తే సిద్ధవటం మండలం, అట్లూరు మండలం, బద్వేల్ నియోజకవర్గం మొత్తం ప్రజలకు మరియు కడప టు బద్వేలు వెళ్ళు ప్రయాణికులకు మేలు జరుగుతుందని ఎన్నో సంవత్సరాల నుంచి రూపు దాల్చని ఈ బ్రిడ్జిని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలని వారు కోరారు


## మాజీ మండల అధ్యక్షులు కందుల గుండయ్య సతీమణి చెంగమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన కస్తూరి



చిట్వేలి ఫిబ్రవరి 6 మనం న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు కందుల గుండయ్య సతీమణి కందుల చెంగమ్మ అకస్మాత్తుగా మరణించిన సందర్భంగా శుక్రవారం వారి స్వగృహం నందు పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాములపాటి రామచంద్రయ్య, తుంగా ఈశ్వరయ్య, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి కస్తూరి శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ ఆర్.టి.ఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్, రైల్వేకోడూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తేనెపల్లి చిన్న, కట్టా శ్రీను, కస్తూరి శివ, తదితర నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘన సత్కారం

ప్రొద్దుటూరు 7 మనంన్యూస్: ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్‌లోని ARÊBCVR TRAVELS యజమానులు శ్రీనివాసులు రెడ్డి, సురేష్ రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి ఆహ్వానం మేరకు ప్రొద్దుటూరుకు విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.



# విద్యార్థులతో పనులు చేయించుకుంటున్న హెచ్ ఎం ఎం స్కూల్ కరస్పాండెంట్

### నా బిడ్డతో ఎలా పనులు చేయించుకుంటారు అంటూ ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

రైల్వే కోడూరు, ఫిబ్రవరి 06,మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చదువు నేర్పాల్సిన పాఠశాలే విద్యార్థులకు నరకంగా మారిందా అనే అనుమానాలకు తావిచ్చే ఘటన ఒకటి వెలుగుచూసింది.రైల్వే కోడూరు పట్టణంలోని హెన్రీ మేయర్ మెమోరియల్ హై స్కూల్ కారస్పాండెంట్ కే. దేవ సుందరం తన స్వంత పనుల కోసం ఎనిమిదో తరగతి విద్యార్థులను ఇంటికి తీసుకువెళ్లి పనులు చేయించడంతో పాటు, పనులు సరిగా చేయలేదన్న కారణంతో వారిని తీవ్రంగా కొట్టాడనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.హెన్రీ మేయర్ మెమోరియల్ హై స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న వేడుక రోహిత్ కుమార్, మరో విద్యార్థి మన్యం గౌతం అనే ఇద్దరు విద్యార్థులను కారస్పాండెంట్ దేవ సుందరం తన వ్యక్తిగత అవసరాల కోసం ఇంటికి తీసుకువెళ్లాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.అక్కడ పనులు చేయించుకుని, పనులు సరిగా చేయలేదని తీవ్రంగా కొట్టి అమానుషంగా హింసించాడని వారు వాపోతున్నారు.ఈ ఘటనలో అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, తీవ్రంగా గాయపడ్డ రోహిత్ నడవలేని పరిస్థితిలో ఉండగా ఆటోలో తీసుకొచ్చి స్కూల్ సమీపంలో వదిలేసి వెళ్లిపోయాడని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇంటికి చేరుకున్న రోహిత్ బాధతో అన్నం కూడా తినకుండా పడుకోవడంతో తల్లి గట్టిగా అడగ్గా తనకు జరిగిన దారుణాన్ని బయటపెట్టినట్లు తెలిపారు. మా కొడుకుని చదువు కోసం బడికి పంపితే, ఉపాధ్యాయుడే పనిమనిషిలా వాడుకున్నాడు.పని చేయలేదని కొట్టాడు.ఇది ఎంతవరకు న్యాయం? అని బాధిత విద్యార్థి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో శుక్రవారం నాడు బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని కారస్పాండెంట్ని నిలదీశారు.

ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.తమ పిల్లలకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను వేడుకున్నారు.విద్యా ఆలయాల్లోనే విద్యార్థులు సురక్షితంగా లేని పరిస్థితి నెలకొనడం తల్లిదండ్రుల్లో భయాందోళనలకు దారితీస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు ఎలా స్పందిస్తారన్నది,కారస్పాండెంట్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సి ఉంది.



# పాఠశాలల అభ్యున్నతికి పాటుపడడమే విద్యాంజలి కార్యక్రమ లక్ష్యం





ముద్దనూరు, ఫిబ్రవరి, 06, (మనం, న్యూస్); ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, సమాజ సేవకుల తోడ్పాటుతో ప్రభుత్వ విద్యాలయాలలో మెరుగైన సేవలు అందించడం కొరకు విద్యాంజలి కార్యక్రమం ఉపయోగపడుతుందని శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించినట్లు మండల ఎంఈఓలు అన్నయ్య, నాగేశ్వర్ నాయక్ తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యా యులు తమ పాఠశాలల ను విద్యాంజలి పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని మీ పాఠశాలకు కావలసిన మౌలిక వసుతులను గుర్తించి విద్యాంజలి పోర్టల్ నందు నమోదు చేసినట్లయితే విద్యాంజలి పోర్టల్ నందు మెంటారుగా ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, పాఠశాలల పూర్వ విద్యార్థులు సమాజ సేవకులు, గ్రామ ప్రజలు సహకరించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని తెలియజేసారు.

ఈ కార్యక్రమం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ రామాకేశవ, సిర్పీ లు పాల్గొన్నారు.

# కోవిడ్ టీకాలతో పిల్లలు పుట్టరన్నది అవాస్తవం.. అపోహలకు చెక్!

### కోవిడ్ వ్యాక్సిన్‌కు, సంతానోత్పత్తి సామర్థ్యానికి ఎలాంటి సంబంధం లేదని అధ్యయనంలో వెల్లడి

### స్వీడన్‌లో దాదాపు 60,000 మంది మహిళలపై ఈ పరిశోధన నిర్వహణ

### వ్యాక్సిన్ తీసుకున్న, తీసుకోని మహిళల్లో జననాలు, గర్భస్రావాల రేటులో తేడా లేదని స్పష్టీకరణ

కోవిడ్ వ్యాక్సిన్ల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుందంటూ వచ్చిన వదంతుల్లో ఎంతమాత్రం నిజం లేదని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల పిల్లలు పుట్టే అవకాశాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని ఈ పరిశోధనలో తేలింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారమైన అపోహలకు ఈ అధ్యయనం చెక్ పెట్టింది. స్వీడన్‌లోని లింకోపింగ్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న దాదాపు 60,000 మంది మహిళలపై జరిపిన ఈ పరిశోధన వివరాలను 'కమ్యూనికేషన్స్ మెడిసిన్' అనే ప్రముఖ సైన్స్ జర్నల్‌లో ప్రచురించారు. వ్యాక్సిన్ తీసుకున్న వారికి, తీసుకోని వారికి మధ్య జననాల రేటులో గానీ, గర్భస్రావాల రేటులో గానీ గణాంకపరంగా ఎటువంటి తేడా లేదని ఈ అధ్యయనం నిర్ధారించింది. "మహమ్మారి సమయంలో జననాల రేటు తగ్గడానికి ఎ=చీూ కోవిడ్-19 వ్యాక్సిన్లు కారణం అనడానికి ఎలాంటి ఆస్కారం లేదు. వ్యాక్సిన్ తీసుకున్న, తీసుకోని మహిళల మధ్య జననాల రేటులో మేము ఏ తేడానూ గమనించలేదు" అని అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ టూమాస్ టింప్కా తెలిపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో స్వీడన్ వంటి కొన్ని దేశాల్లో జననాల రేటు తగ్గడంతో దీనికి వ్యాక్సిన్లే కారణమా? అనే అనుమానాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఈ పరిశోధన ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో జరిగిన చాలా అధ్యయనాలు సంతాన సాఫల్య చికిత్స తీసుకుంటున్న జంటలపై దృష్టి సారించగా, ఈ అధ్యయనం మాత్రం సాధారణ జనాభాలో గర్భధారణ అవకాశాలను పరిశీలించింది. వయసు, ఇతర అనారోగ్య సమస్యల వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఫలితాలను విశ్లేషించారు. కోవిడ్ ఇన్ఫెక్షన్ గర్భవతులకు ప్రమాదకరమని, అయితే వ్యాక్సిన్ ఆ రిస్క్‌ను గణనీయంగా తగ్గిస్తుందని పలు అధ్యయనాలు ఇప్పటికే నిరూపించాయి. అందువల్ల కుటుంబ జీవితం ప్రారంభించాలనుకునే మహిళలు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకునే విషయంలో ఎలాంటి సంకోచం పెట్టుకోవద్దని ప్రొఫెసర్ టింప్కా స్పష్టం చేశారు.

